



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబర్ 26, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## జలాశయాల్లో 'సికెంట్' వినియోగించరు!



జలాశయాల్లో 'సికెంట్' వినియోగించరు!వాటి డిజైన్లకి మార్గదర్శకాలు లేవు

మేడిగడ్డ బరాజ్‌లో వాటిని ఎందుకు వాడారు?

సరైన షూటింగ్ వెలాసిటీ, టెయిల్‌పాండ్ లెవల్‌ను అంచనా వేయలేదా?

సీడీఓ మాజీ ఎస్‌ఈని ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

ఆ నిర్ణయం ఫీల్డ్ ఇంజనీర్లు, ఎల్‌అండ్‌టీదే అని ఎస్‌ఈ వివరణ

హైదరాబాద్: 'జలాశయాల నిర్మాణంలో సికెంట్ పైల్స్ వినియోగించరు. సికెంట్ పైల్స్ డిజైన్ల తయారీకి ప్రత్యేక నిబంధనలూ లేవు. మేడిగడ్డ బరాజ్‌కి సికెంట్ పైల్స్ ఎందుకు వాడారు?'అని కాళేశ్వరం బరాజ్‌లపై విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ప్రశ్నించింది. నీటిపారుదల శాఖలోని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీఓ) మాజీ ఎస్‌ఈ కె.ఎస్.ఎస్.చంద్రశేఖర్‌కు శుక్రవారం నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌లో బరాజ్‌ల డిజైన్లపై కమిషన్ కీలక ప్రశ్నలను సంధించింది. దేశంలో జలాశయాల నిర్మాణాల్లో సికెంట్ పైల్స్ వినియోగంపై అప్పట్లో తమ వద్ద సమాచారం లేదని చంద్రశేఖర్ బదులిచ్చారు. ఇన్‌ఫ్రా, సముద్రపు తీర ప్రాజెక్టుల్లో వీటిని వినియోగిస్తున్నారన్నారు. వీటి డిజైన్లకు

(మిగతా 2వ పేజీలో)

## కొత్తగా 13 జిల్లా పట్టణాభివృద్ధి సంస్థలు

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పటికే ఉన్న యూడీఏల పరిధి పెంపు**

హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా 13 పట్టణాభివృద్ధి సంస్థలు (అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఏర్పాటు చేసింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)లకు తోడు వనపర్తి, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మల్, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, మహబూబాబాద్, కొత్తగూడెం, కామారెడ్డి, కాగజ్‌నగర్, జోగులాంబ గద్వాల, ఆదిలాబాద్ జిల్లాల పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రోడ్ నెట్‌వర్క్, తాగునీరు, ఉపాధి అవకాశాలు, శాటిలైట్ టౌన్‌ప్‌ల అభివృద్ధి తదితర మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలు, గ్రామాలను ఈ యూడీఏల పరిధిలోకి తీసుకువచ్చారు. వీటితోపాటు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, నిజామాబాద్, స్తంభాద్రి (ఖమ్మం), మహబూబ్‌నగర్, వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిని పెంచారు. ఈ మేరకు ఆయా యూడీఏల పరిధిలోనికి వచ్చే మున్సిపాలిటీలు, గ్రామాలను ఈ ఉత్తర్వుల్లో నోటిఫై చేశారు.

## చిత్తశుద్ధి, దూరదృష్టితోనే అభివృద్ధి

ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..

భద్రాచలంలో రామాలయ దర్శనం



2లో



2లో

## ఉక్రెయిన్, పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు కృషి చేస్తాం

**యుద్ధాలతో సమస్యలు పరిష్కారం కావు.. జర్మనీ చాన్స్‌లర్ ఒలాఫ్‌తో భేటీలో మోదీ**

## రిపోర్టు అన్నారు... రిక్తహస్తం చూపారు!

మంత్రివర్గ ఉపసంఘం నివేదికను సీఎస్ బయటపెట్టకపోవడంపై అసంతృప్తి

ఇక డీఏలపైనే అందరి ఆశ.. నేటి కేబినెట్‌లో తేల్చకుంటే భవిష్యత్ కార్యాచరణ

ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల ఆవేదన



2లో



## నేడు క్యాబినెట్ భేటీ..

ఎజెండాలో రైతుభరోసా, ఉద్యోగుల డీఏలు, 317జీవో, కులగణన, ధరణి, ఆర్‌వోఆర్ చట్టం! మూసీ, హైడ్రా ఇందిరమ్మ ఇళ్లపైనా నిర్ణయం!



## ఆసిఫాబాద్ ఎమ్మెల్యేకు హైకోర్టులో ఊరట

# తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీలు అడ్డు



## గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నామనే..!

ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటేఆ రెండు పార్టీలకు ప్రతిపక్ష హోదా దక్కదు

భావోద్వేగ రాజకీయాలు తప్ప.. పదేళ్లు ప్రధానిగా మోదీ చేసిందేంటి?

ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్.. దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీ కావాలి

వర్సిటీ బిల్లుపై అధికారులకు ఆదేశాలునేడు క్యాబినెట్ భేటీ

ఎజెండాలో రైతుభరోసా, ఉద్యోగుల డీఏలు, కులగణన, ధరణి, ఆర్‌వోఆర్ చట్టం!

మూసీ, హైడ్రా ఇందిరమ్మ ఇళ్లపైనా నిర్ణయం!

హైదరాబాద్, అక్టోబరు 25 : హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గుజరాత్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం తరహాలోనే బాపూఘాట్‌లోనూ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు. శుక్రవారం ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సీఎం మాట్లాడారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. గుజరాత్‌లో బీజేపీ వాళ్లు సబర్మతి రివర్ ఫ్రంట్ పటేల్ తరహాలో గాంధీ విగ్రహం! తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలు ఎన్నుకుంటేనే మేము అధికారంలోకి వచ్చాం. ప్రభుత్వాన్ని పనిచేయనివ్వండి.. మీకు నచ్చకపోతే ఇంట్లో కూర్చోండి. మా ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే.. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతోనైనా కేసీఆర్ ప్రజల ఆలోచనను అర్థం చేసుకోవాలి. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సర్కారును పడగొట్టాలని చూశారు. కానీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే నాకు మద్దతుగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్మించుకోవచ్చు కానీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మాత్రం ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాము గుజరాత్‌కు పోటీ ఇవ్వబోతున్నందునే తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేయనివ్వకుండా అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. అయినా.. గాంధీ వారసులుగా తాము బాపూఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. ఇక దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్

(మిగతా 2వ పేజీలో)



## కేసులకు భయపడం.. ఏం చేస్తారో చేస్కోండి

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

వచ్చేది మేమే.. వందరెట్లు వడ్డీతో బదులు తీర్చుకుంటాం

సిరిసిల్లలో ఈఆర్సీ విచారణకు హాజరు

విద్యుత్ చార్జీల పెంపును అడ్డుకుంటామని స్పష్టీకరణ

సిరిసిల్ల: 'మహా అయితే.. ఏం చేస్తారు.. ఏవో తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతారు.. ఏం కేసులు పెడుతారో పెట్టుకోండి. ప్రజల కోసం జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇంతకు వంద రెట్లు వడ్డీతో సహా బదులు తీర్చుకుంటాం. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. వచ్చేది మేమే.. నేనే.. 'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె.తారక రామారావు అన్నారు. విద్యుత్ సంస్థల చార్జీల పెంపు ప్రతిపాదనలపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) శుక్రవారం నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలో రాజకీయ బాంబులు పేలతాయనే (మిగతా 2వ పేజీలో)

# బడుగుల నేత "కటకం" జన్మదినం నేడే

**బీసీల ఐక్యతే లక్ష్యంగా జీవితాంతం అలుపెరుగని పోరాటం**

**చేతివృత్తులకు చేయూతనిచ్చేందుకు కృషి చేసిన నర్సింగ్ రావు**

**తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కటకం...**

**హిందూ బంధువుగా అందరి చేత మన్నలు**


**పర్యావరణం పట్ల ప్రజల్లో 'అవేర్ ' తెచ్చిన స్వచ్ఛంద సేవకుడు కటకం**





**(వార్త మిర్రర్ యాదాద్రి / ప్రతినిధి గణేష్ సాగర్)**

భాగ్యనగరంలో పుట్టి పెరిగి పాఠశాల హై స్కూల్ స్థాయి లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సిద్ధాంతాలకు ఆకర్షితుడై 1980 లోనే రాష్ట్రీయ స్వయం సేవ సంఘం శాఖలో ముఖ్య శిక్షగా, నీ యుద్ధ ప్రముఖ గా యువతను ఏకం చేస్తూ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తూ, టైగర్ నరేంద్ర ముఖ్య అనిచరుడుగా వారి నాయకత్వంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ "ఆల్ కబీర్ హటావో "ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రామజన్మభూమి రామ మందిర నిర్మాణ ఉద్యమ సమయంలో లక్షలాదిమంది స్వయం సేవకులను తయారుచేసిన గొప్ప నాయకుడు, 1989 లో నివేదిత విద్యాలయం ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థలో సంచలన మార్పులకు శ్రీకారం చుట్టాడు 2012లో అవేర్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి పర్యావరణ పరిరక్షణకై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ భూమి కాలుష్యం, నీటి కాలుష్యం,గాలి కాలుష్యంపై యువతలో విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ, అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ సమస్యలు ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన సదస్సులు, నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తుంటారు ,అవేర్ అవగాహన చైతన్య యాత్ర 2013 నుంచి 2014 వరకు 100 రోజుల రథయాత్ర చేపట్టి భారీ ఎత్తున ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగింది, అలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ నవంబర్ 14, 2013 లో బాలల దినోత్సవం సందర్భంగా సరూర్ నగర్ స్టేడియంలో 15,000 వేల మంది చిన్నారులతో విద్యార్థుల సమ్మేళనం, నిర్వహించి విద్యార్థులకు పర్యావరణ భూమి, గాలి, నీరు, కాలుష్యంపై అవగాహన కల్పించారు , 1914-19 15లో తెలంగాణ ( బడ్జెట్) ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఐక్య కార్యాచరణ పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాటాలు చేస్తూ నిజాం కాలేజ్ గ్రౌండ్ లో 60.000 /వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించారు తెలంగాణ ఉద్యమ సమయంలో 2002-03 టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా పదవులు నిర్వహించారు, అనేక కార్యక్రమాలు నిర్వహించారు, దేవేందర్ గౌడ్ నిర్వహించిన గోదావరి జలసాధన పాదయాత్రలో పాదయాత్ర ప్రముఖ గా బాధ్యతలు నిర్వహించి పాదయాత్రని విజయవంతం చేశారు , 2014లో అవినీతి నిర్మూలన కోసం, నీతి నిజాయితీ రాజకీయాల కోసం ఆవిర్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ దేశంలో విస్తరిస్తున్న సమయంలో ఆ పార్టీకి ఆకర్షితులై ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి హమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు, గత పది సంవత్సరాల నుంచి బిసి కుల వృత్తులపై అధ్యయనం చేస్తూ.! బీసీలు రాజకీయంగా ఎదగక పోవడానికి కారణాలను అన్వేషిస్తూ.! బీసీలు ప్రజా ప్రతినిధులుగా గెలవాలంటే డబ్బే కారణమా ఇలాంటి అంశాలపై సమావేశాలు నిర్వహిస్తూ బీసీలకు అండ దండగ నిలవాలనే లక్ష్యంతో బిసి సంఘాలతో బీసీ యువజన సంఘాలతో బీసీ కులవృత్తులతో బీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ తో డబ్బు లేదని కారణంతో రాజకీయాల్లో ఎదగలేకపోయినా బీసీ నాయకులతో గత సంవత్సరం నుంచి అనేక సమావేశాలు నిర్వహిస్తూ ఒక వేదిక మీదికి తీసుకువస్తూ కలిసి నడవాలనే ఒక ఆలోచన... తో మనకోసం మన అందరి కోసం కలిసి నడుస్తున్న కటకం నర్సింగ్ రావు గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ. వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్



# విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిన ప్రజాపాలన ప్రభుత్వం

**అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు**

**8 వేల కోట్ల స్కాలర్షిప్స్ విడుదల చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముట్టడి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్**



కొండ మల్లేపల్లి అక్టోబర్ 25 వార్త మిర్రర్ : ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,ఎమ్మార్వో కార్యాలయం ముందు బైటాయించి స్కాలర్ షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలని అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రశాంత్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంక్షోభంలో ఉందని ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల రోడ్లపాలైనారని ప్రభుత్వం పై విమర్శించారు. గత 10 యేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూపు చూపింది, ఇప్పటివరకు 8300,కోట్లు పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన అని చెప్పుకొని మేము అధికారంలో వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల, చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వ అధికారంలో వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్న విద్యార్థుల స్కాలర్షిప్ లు మంజూరు చేస్తామని కనీసం ప్రకటన చేసిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విద్య శాఖ మంత్రిని కూడా ఇప్పటి వరకు నియమిం చలేదని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల ఎమ్మెల్యే ఎంపీ లను అడ్డుకుంటమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గత నెల రోజుల నుండి తెలంగాణ రాష్ట్రంలో దశలవారీగా స్కాలర్ షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సైతం బందుకు పిలుపునిచ్చిన, ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మందుబాబులకు అబ్కారీ శాఖకు మంత్రి వుంటాడు కానీ విద్యార్థులకు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం అనేది విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ డివిజన్ అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్, డివిజన్ ఉపాధ్యక్షులు పొట్ల రాకేష్ మండల అధ్యక్షుడు నేర్లపల్లి జై చరణ్,జోనలగడ్డ చరణ్ శరత్ ఆంజనేయులు ఇద్దిరాములు సరస్వతి మౌనిక ఆరాధ్య జ్యోతి హారిక అంజలి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరకొండ - డిండి ప్రధాన రహదారిపై కోతి మృతి

**అడవిలో ఉండాల్సిన కోతులు**


**రహదారుల వెంట ఆహారం కోసం ఎదురుచూపులు**

**కోతులకు ఆహారం అందించని కోతుల ఆహారశాల**

**నిర్లక్ష్యం వహిస్తున్న అటవీశాఖ అధికారులు,**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**







డిండి అక్టోబర్ 25 వార్తమిర్రర్ : మానవత్వం లేని రోజుల నడుము గడుస్తున్న కాలంలో కనీస బాధ్యత లేని మానవుడు ని మూవజీవాల పట్ల కొంచెం కూడా మానవత్వం లేకుండా నడుచుకుంటున్న రోజులు దేవరకొండ-డిండి ప్రధాన రహదారి బొగ్గుల దొన బస్ స్టాప్ సమీపంలో అభం శుభం తెలియని (వానరం)కోతి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మరణించి దాదాపుగా రెండు రోజులు అయి ఉండవచ్చు. నిత్యం ఈ రహదారిపై వందలాది వాహనాలు ప్రయాణికులు ప్రయాణిస్తున్న కనీసం మరణించిన కోతిని చూడకుండా వెళ్ళిపోతున్నారు. చూసినవాళ్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రజానీకం. ఈ విషయమై సంబంధిత అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా మండలంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని గ్రామాలలో కోతులు విచ్చలవిడిగా ప్రజలను భయ ఆందోళనలకు గురి చేస్తున్నాయని కోతులను నియంత్రించలేక తామే ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారులు అడవులలో ఉండాల్సిన కోతులను నియంత్రించలేక వాటిని బయటికి వదిలేయడంతో రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న సమయంలో వాటికి సరైన ఆహారం దొరకక ప్రయాణికులు రహదారుల వెంట కూరగాయలు పండ్లు కోతులకు ఆహారంగా ఉన్నప్పటికీ నిరంతరం రోడ్లపైనే ఉండడంతో రాత్రి సమయాల్లో గుర్తుతెలియని వాహనాలు ఢీకొట్టడంతో కోతులు మృత్యువాత పడుతున్నాయి. గత ప్రభుత్వాలు చెరుకుపల్లి గ్రామంలో కోతుల బెడదను నియంత్రించే విధంగా వాటికి ఆహారాన్ని అందించే ప్రయత్నంగా డిండి మండలం లో చెరుకుపల్లి గ్రామంలో కోతుల ఆహార శాల ను 2020 సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ఆహారశాల కోతులకు ఉపయోగపడడం లేదు. అదేవిధంగా ఆహారశాల ను సందర్శించని అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యంగా అక్కడ పరిస్థితులు ఏమీ తెలియనట్లు మాట్లాడడం హాస్యాస్పదం. ఆహారశాలను సంబంధిత అధికారులు వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరపకపోవడం పట్ల కోతుల ఆహారం దొరకపోవడంతో కోతులు చుట్టుపక్కల గ్రామాలను రోడ్లపై నిత్యం వేసే అహరాల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. అటవీశాఖ అధికారులు వాటిని నియంత్రించే విధానాన్ని అమలుపరచకపోవడం వాటి నియంత్రణ అడవులలో వదిలేయడం తూతూ మంత్రంగానే చేస్తున్నడంతో గ్రామాల ప్రజల నుండి అధికారులకు వ్యతిరేకత తప్పడం లేదు. ముఖ్యంగా రహదారిపై కోతి మృతి చెందడం పట్ల అటవీశాఖ అధికారుల పనితీరు మెరుగు పడకపోవడం కోతులను అడవిలో వదిలేయకపోవడం పట్ల కోతులు ప్రమాదాలకు గురవడంతో పాటు ఆహారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కోతులు అదే విధంగా సమయపాలనలో ఆహారం లేక చెట్లల్లో మరణించిన కోతులెన్నో.



# సేవా కార్యక్రమంలో ఆర్యవైశ్యుల ముందు ఉండాలి

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 25:ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమంలో ముందుండాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మల్కాజ్గిరి మండలం నేరేడ్మెట్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 300కు పైగా విద్యార్థిని,విద్యార్థులకు మల్కాజ్గిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దుబగుంట అశోక్ గుప్తా సొంత నిధులతో బెల్టు,టై,పెన్స్,పెన్సిల్స్, ఎరేజర్స్,వాటర్ బాటిల్స్ తో పాటు బిస్కెట్స్,చాక్లెట్స్ పంపిణీ చేశారు.తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కల్వ సుజాత గుప్త,మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెల్దే రమేష్ గుప్తా,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నేతి రాములు గుప్తా,జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ గుప్తాలు,కోశాధికారి బల్లి శ్రీధర్ గుప్తాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు.విద్యార్థులకు చేయూతగా దూబగుంట అశోక్ గుప్తా చేపట్టిన పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బెలిదే రమేష్ గుప్తా,బచ్చు నగేష్ గుప్తా,కోశాధికారి బల్లి శ్రీధర్ గుప్తాలు అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు, బస్తీ సంఘం నాయకులు పసునురి చంద్రశేఖర్ గుప్తా,మెంబర్షిప్ కమిటీ చైర్మన్ పెరుమల్ల అనిల్ బాబు గుప్తా,సేవాదల కమిటీ చైర్మన్ బెజ్గం శ్రీనివాస్ గుప్తా,శరత్ బాబు గుప్తా,ఉప్పల సంతోష్,రాయల శ్రవణ్ గుప్తా,నంగునూరి అశోక్ గుప్త,రేబెల్లి శ్రీనివాస్ గుప్తా,ములుగు బాలరాజు గుప్తా,ఇరుకుల సత్యనారాయణ గుప్తా,లక్ష్మీనారాయణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యేకు
# హైకోర్టులో ఊరట

హైదరాబాద్, అక్టోబరు 25 : ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మికి హైకోర్టులో ఊరట లభించింది. ఆమె ఎన్నిక చెల్లదని పేర్కొంటూ, కాంగ్రెస్ నేత అజ్మీరా శ్యాం దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్ను హైకోర్టు శుక్రవారం కొట్టేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీచేసిన అజ్మీరా శ్యాం బీఆర్ఎస్ అభ్యర్థి కోవా లక్ష్మి చేతిలో ఓటమిపాలయ్యారు. లక్ష్మి తన ఎన్నికల అఫిడవిట్లో ఆదాయపు పన్ను వివరాలను దాచిపెట్టారని, అందువల్ల ఆ ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ ఆయన ఎలక్షన్ పిటిషన్ (ఈపీ) దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం.. కేసులో మెరిట్స్ లేకపోవడంతో కొట్టేస్తున్నట్లు ప్రకటించింది.

# నేడు క్యాబినెట్ భేటీ..

**ఎజెండాలో రైతుభరోసా, ఉద్యోగుల డీఏలు,**

**317జీవో, కులగణన, ధరణి, ఆర్వోఆర్ చట్టం!**

**మూసీ, హైడ్రా ఇందిరమ్మ ఇళ్లపైనా నిర్ణయం!**

హైదరాబాద్, అక్టోబరు 25 : రాష్ట్ర మంత్రి మండలి శనివారం సచివాలయంలో సమావేశం కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సాయంత్రం 4గంటలకు జరగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ప్రధానంగా రైతుభరోసా పథకం అమలు, అందుకు సంబం?ధించిన అంశాలతోపాటు రైతుబీమా పైనా చర్చించనున్నారు. కాగా, ధాన్యం కొనుగోలు పాలసీ రూపకల్పన కోసం ఏర్పాటైన క్యాబినెట్ సబ్కమిటీ ఇప్పటికే ఒక నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందించింది. ఈ నివేదికలో పొందుపరిచిన అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డీఏల విషయంలోనూ సర్కారు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. క్యాబినెట్ భేటీలో ఈ అంశాన్ని చర్చించి ప్రకటన చేసే అవకాశాలున్నాయి. ఇక కొత్త జిల్లాలకు ప్రభుత్వ ఉద్యోగుల కేటాయింపు, స్థానికత వివాదానికి సంబంధించిన 317జీవోపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్కమిటీ.. ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీనిపైనా మంత్రిమండలి నిర్ణయం తీసుకోనుంది.

## ఉక్రెయిన్, పశ్చిమాసియాలో
# శాంతిస్థాపనకు కృషి చేస్తాం



న్యూఢిల్లీ, అక్టోబరు 25: ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఈ ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. భారత్-జర్మనీ 7వ 'ఇంటర్ గవర్నమెంటల్ కన్సల్టేషన్స్ (ఐజీసీ)' చర్చల్లో భాగంగా మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన జర్మన్ చాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్తో శుక్రవారం మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉక్రెయిన్, పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. వీలైనంత త్వరగా వీటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా కృషి చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది. యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదు" అని చెప్పారు. ప్రపంచవ్యాప్తం గా ఉద్రిక్తతలు, విభేదాలు ముసురుకున్నప్పటికీ భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిందని పేర్కొన్నారు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదన్నారు. రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాల పరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన 'ఫోకస్ ఆన్ ఇండియా'ను మోదీ స్వాగతించారు. ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 18వ ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్-2024 సదస్సులో మోదీ మాట్లాడుతూ.. ఓ వైపు సీఈవో ఫోరం సమావేశం జరుగుతుండగా, మరోవైపు ఇరుదేశాల నౌకాదళాలు సంయుక్త విన్యాసాలు చేస్తున్నాయని చెప్పారు. జర్మనీ, భారత్ దేశాల మధ్య ఉన్న స్నేహ బంధం అన్ని రంగాల్లోనూ మరింత బలోపే తం అవుతోందని తెలిపారు. భారతీయ నిపుణులకు ఏటా ఇచ్చే వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలన్న జర్మనీ నిర్ణయంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది జర్మనీ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్న విశ్వాసం తనకుందన్నారు. భారత్, జర్మనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ ఏడాదితో 25 ఏళ్లు పూర్తవుతాయని.. మరో 25 ఏళ్లలో ఇది మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని పేర్కొన్నారు. ఐరాస భద్రతామండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.



## జాతీయ సాహస శిబిరం

## నాలుగవ రోజు వాల్ రాఫెలింగ్ శిక్షణ కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25హిమాచల్ ప్రదేశ్ ధర్మశాల 2024 సంవత్సరానికి గాను రీజినల్ మౌంటనీరింగ్ సెంటర్లో శిక్షణ ఏర్పాటు చేశారు. అటల్ బిహారీ వాజ్పేయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్ లో భాగంగా మాస్టర్ శిక్షకులు సంతోష్, బ్రిజ్, శ్యాము వాల్ రాఫెలింగ్ చేసే విధానంలో మెలకువలు. వాల్ రాఫెలింగ్ చేసే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. తర్వాత సోమ్ దత్ మాస్టర్ ట్రేడర్ మొదట వాల్ రాఫెలింగ్ చేసి చూపించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఒకరి తర్వాత ఒకరిని మొత్తం 50 మంది, అదే విధంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులను కూడా వాల్ రాఫెలింగ్ చేయించారు. శాతవాహన విశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాల నుంచి వచ్చిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఒక కాంటిన్జెంట్ డాక్టర్ పడాల తిరుపతి శిక్షణలో నాలుగవ రోజు అనగా 25 అక్టోబర్ 2024 రోజున వాల్ రాఫెలింగ్ శిక్షణలో పాల్గొన్నారు. మాలవత్ అనిల్ కుమార్, వేణుమాధవ్, తులసీదాస్, వై కుశాల్ కుమార్, సంధ్య, సరిత, సుప్రియ, హర్షిత, ఆకుల అనూష, ఇ .రాజు అత్యంత ప్రతిభను కనబరిచారని వీరికి కాంటిన్జెంట్ లీడర్ గా నితృత్వం వహిస్తున్న డాక్టర్ పడాల తిరుపతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తెలియజేశారు. అత్యవసర సమయంలో, ఆపత్కర సమయంలో వాల్ రా ఫీలింగ్ ఒక ప్రాణ రక్షకమైన చర్యనే కాకుండా ఇతరులను ప్రమాదం నుంచి తప్పించవచ్చని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్షుణ్ణంగా నేర్చుకొని పరిణతి సాధించాలని జితేందర్ ఇంచార్జ్ అటల్ బిహారీ వాజ్పేయి ఇన్స్టిట్యూట్ ర ఆఫ్ మౌంటినీరింగ్ అండ్ అల్లైడ్ స్పోర్ట్స్ తెలియజేశారు



## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేలు పరిహారం ఇవ్వాలి

### - పంట పొలాలను పరిశీలించిన జూలకంటి

మిర్యాలగూడ, అక్టోబర్ 25:- (వార్త మిర్రర్)

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని కేజిఆర్ కాలనీ, దిలావర్ పూర్ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో అకాల వర్షంతో నేలకొరిగిన పంట పొలాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసుకున్న రైతులకు అకాల వర్షాలు నిండా ముంచాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. వ్యవసాయ,రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపోయిన పంటల వివరాలను సేకరించి ఎకరాకు 30వేలు ఆర్థిక సాయం చేసి రైతులను ఆదుకోవాలన్నారు. పంటల బీమా పథకం వర్తింపజేయాలన్నారు. రైతులను ఆదుకొని ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్, జిల్లా నాయకులు వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, మండల నాయకులు కోటిరెడ్డి, దయానంద్, ధీరవత్ శ్రీను నాయక్, మట్టయ్య, రైతులు పీక్య, శేఖర్ రెడ్డి, వాగ్య ,హన్మ్మ, చిన్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి పట్టణంలో జరుగు సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధి గణేష్ సాగర్

భువనగిరి పట్టణంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట విరేశ్ యాదవ్ ఆధ్యర్యంలో యధాద్రి భువనగిరి జిల్లా లో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్యర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించుటకు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది అలాగే అందరి అభిప్రాయం మేరకు నవంబర్ 9న భువనగిరి హెడ్ క్వార్టర్స్ లో సాయిబాబా గుడి నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు దున్నపోతుల ఆట,ఒగ్గు డొల్లు,వివిధ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించానికి నిర్వహించడం జరిగింది అలాగే జిల్లా అధ్యక్షులు పుట్ట విరేశ్ యాదవ్ గారు మాట్లాడుతూ యధాద్రి జిల్లా వ్యాప్తంగా ప్రతి టౌన్, గ్రామంలో నుంచి ప్రతి యొక్క యాదవ సోదరులు 10000 మందికి పైగా పాల్గొనలని అలాగే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న యాదవ ప్రజా ప్రతినిధులను కూడా అహ్వానించడం జరుగుతుందని చెప్పారు శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా కమిటీ ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ కౌన్సిలర్ వడిచేర్ల కృష్ణ యాదవ్,మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్,యాదవ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు గుండెబోయిన సురేష్ యాదవ్,టౌన్ అధ్యక్షులు మద్రి పాండు యాదవ్,బొమ్మలరమరం మండల అధ్యక్షులు కుకుట్ల ఈశ్వర్ యాదవ్,జిల్లా నాయకులు,దశరథ యాదవ్,రసాల రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బత్క అశోక్,టౌన్ యూత్ అధ్యక్షులు కదరి ప్రవీణ్ యాదవ్,గంధమల్ల మాజీ సర్పంచ్ పరమేష్ యాదవ్,మండల యూత్ అధ్యక్షులు రసాల లింగుస్వామి యాదవ్,మండల యూత్ ప్రధాన కార్య దర్శి శ్రీరాం శరత్ యాదవ్,తుమ్మేటి శ్రీశైలం యాదవ్,గొర్ల మల్లేష్ యాదవ్ లింగ స్వామి యాదవ్,చీమల మహేష్ యాదవ్,నరసింహ యాదవ్ తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నేతలపై శంకర్ నాయక్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై విమర్శలు చేయడం తగదు

### సోషల్ మీడియా ప్రచారమే బిఎల్అర్ చేసింది ఏమీ లేదు

### బిఆర్ఎస్ గిరిజన నాయకులు

మిర్యాలగూడ అక్టోబర్ 25:-( వార్త మిర్రర్) మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, భూపాల్ రెడ్డిలపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని బిఆర్ఎస్ నాయకులు అడవిదేవులపల్లి మాజీ ఎంపీపీ బాలాజీనాయక్, ఎల్.హాథిరాంనాయక్, మాజీ సర్పంచ్ ప్రకాష్ నాయక్, డి.రవినాయక్ లు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల నుంచి ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. నల్గొండ జిల్లాలో ఇసుక మాఫియా కాంగ్రెస్ నేతల కనుసన్నలలోనే నడుస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన తండాలను గ్రామపంచాయతీ లాగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ నేతలపై నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. శంకర్ నాయక్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే కాంగ్రెస్ నేతలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. దామరచర్ల మండలం




భూఅక్రమణల్లో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు పై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఒక్క ఆధారం ఉన్న చూపాలని, ఆధారం లేకుండా కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ సోషల్ మీడియాలో ప్రచారం తప్ప చేసిందేమీ లేదన్నారు. శంకర్ నాయక్ మాట్లాడిన తీరు సరైంది కాదని తన మాటలను ఉప సంహరించు కోవాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ లు రవీందర్ నాయక్, పాచు నాయక్, మిర్యాల గూడ పట్టణ బిఆర్ఎస్ నాయకులు పి.శ్రీనివాస్ యాదవ్, సాధినేని శ్రీనివాస్, వీర్లపాలెం బిఆర్ఎస్ నాయకుడు వినోద్ నాయక్, ఎండీ.ఫయాజ్ పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### అధైర్య పడకండి అండగా ఉంటాం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్రవారం మల్లాపూర్ మండల వ్యవసాయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై రాయికల్ పట్టణంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం విప్ కు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం గత పది సంవత్సరాలుగా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అధైర్య పడకండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆలయ కమిటీ, ఇందిరమ్మ కమిటీ లలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతి పాదించారని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరో ప్రతిపాదనతో మార్పులు చేసి బిఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలను చేర్చారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత మంత్రులు,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతానన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ను కార్యకర్తలు సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు గోపి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్, నాయకులు బాపురపు నర్సయ్య, ఎద్దండి భూమారెడ్డి, దివాకర్ రెడ్డి, దాసరి గంగాధర్, మున్ను, షకీర్, శ్రీకాంత్, కడకుంట్ల నరేష్, ఇంతియాజ్, రాకేష్ నాయక్, కోడిపెల్లి ఆంజనేయులు, తలారి రాజేష్, గంగారెడ్డి, నరసింహారెడ్డి, గుండేటి ఆనందం, రాజీవ్, శివ, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారికి పూజలు చేసి సభ్యత్వ నమోదు ప్రారంభం

### - 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమం బల్వాంతాపూర్ ఉన్నత పాఠశాల నుండి ప్రారంభించినట్లు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మల్యాల మండల సభ్యత్వ కార్యక్రమం పూర్తయ్యిందని అన్నారు. 24 సంవత్సరా సర్వీసు చేసుకున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులదరికి గెజిటెడ్ హోదా కల్పించాలని దీని ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని అన్నారు. పదోన్నతులు రాకుండా మిగిలిపోయిన భాషాపండితులందరికి పదోన్నతులు కల్పించాలని అన్నారు. 1927 ఏర్పడిన రాష్ట్రంలోనే అత్యంత సీనియన్ ఉపాధ్యాయ సంఘమైన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు కు ప్రభుత్వ గుర్తింపు హోదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కటుకం నరేందర్, రాష్ట్ర బాధ్యులు చంద సత్యనారాయణ, మడ్డి బాపు, రంగు రాజేశం, వినోద్, శేషగిరి, లలితామనోహర్, భానుప్రకాష్ రెడ్డి, నాగరాజు, జనార్దన చారీ, హేమలత, పద్మావతి, సరిత, గణేష్, వనజ, సుగుణకళ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా సందర్శించిన ఇంటర్ విద్యా జిల్లా అధికారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

ఇంటర్ విద్యా పరిపాలనలో భాగంగా జగిత్యాల జిల్లా డీఐఈఓ డా. వెంకటేశ్వర్లు తేదీ 25.10.2024 శనివారం రోజున స్థానిక రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా సందర్శించి అన్ని బోధనా తరగతులను పరిశీలించి విద్యార్థినీ, విద్యార్థులను బోధనా అభ్యసన సమస్యల గురించి అడిగి తెల్సుకుని ఆలస్యంగా వస్తున్న పిల్లల్ని మందలించి కారణం తెల్సుకుని అధ్యాపకులకు తగు సూచనలిచ్చారు. అలాగే విద్యార్థులు కళాశాలకు నిత్యం సరైన సమయానికి హాజరై కష్టపడి చదివి సత్ఫలితాలు సాధించాలని సూచించారు.. తదనంతరం కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ ఎస్. రాజేంద్రప్రసాద్ బహుకరించిన డిజిటల్ మైక్ సౌండ్ సిస్టమ్ ని డీఐఈఓ వేంకటేశ్వర్లు తమ చేతుల మీదుగా ప్రిన్సిపల్ మరియు స్టాఫ్ సమక్షంలో స్విచ్ ఆన్ చేసి ప్రారంభించి డోనర్ రాజేంద్ర ప్రసాద్ ని ప్రశంసించారు. తదుపరి ప్రిన్సిపాల్, అధ్యాపకులను ఉద్దేశించి కళాశాల అడ్మిషన్లు, అభివృద్ధి, పాఠ్యాంశాల బోధనా అభ్యసన, ప్రాక్టికల్ తరగతుల నిర్వహణ బోధనా, పునశ్చరణ సకాలంలో పూర్తిచేసి పిల్లల్ని వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని ఆయన సూచించారని కళాశాల ప్రిన్సిపల్ జిందం రాజేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ చౌడారపు శ్రీనివాస్, పాతూరి మనోహర్ రెడ్డి, రాజమౌళి, దేవేందర్, గంగారెడ్డి, రవీందర్, రహీం, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజగోపాల్, గంగాధర్ రాజేశ్వర్, మోహన్, రజిత, ఉష ,వెంకట నరసయ్య, సిద్ధికి, మొదలైన వారు పాల్గొన్నారు.



## అనుమతుల్లేని చర్చిలపై తగు చర్యలు తీసుకోవాలని వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ శివారులోని కుమ్మరి పల్లి సరిహద్దు ప్రాంతంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద, గ్రామంలోని బుడగ జంగాల కాలనీ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా చర్చి నిర్మాణం, గుడిసె వేసి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తూ, అన్యమత ప్రచారం చేస్తూ, మతమార్పిడులకు పాల్పడుతున్నారని అనుమతుల్లేని చర్చిలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి వేణు కు శుక్రవారం గ్రామస్తులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ రాజనాల మధు కుమార్, సద్ది మహిపాల్, దేశవేణి శ్రీనివాస్, మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, స్వామి, వినీత్, మధు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.

కల్వకుర్తి అక్టోబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉన్నారు.కల్వకుర్తి పట్టణలో మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల,కళాశాల స్థాయికి నుంచే ఎంపిక కావా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి అక్టోబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఆమనగల్లు మున్సిపాలిటి జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఆయన పార్థీవ దేహాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ పసుపుల జంగయ్య తో కలిసి జంగారెడ్డిపల్లికి చేరుకొని జంతుక జంగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ”5,000తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే వెంట వివిధ మండలాల ముఖ్య నాయకులు,కె ఎన్ ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తాల్లా రవీందర్ రమేష్.ఫిరోజ్, కొండల్,ఖాదర్,ఎంగలి ప్రసాద్, శీను. పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయములో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## సీఐటీయూ జగిత్యాల జిల్లా కార్యదర్శి పులి మల్లేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయములో ఇచ్చిన హామీలు అమలు చేయుటకై ఈ నెల 26 న జరిగే కేబినెట్ సమావేశములో చర్చించి తక్షణమే ఇచ్చిన హామీలు అమలు చేయాలి, ం – తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి ఎన్నికల సమయములో హామీలు ఇచ్చి నేటికీ పది నెలలు గడిసిన కానీ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావటం లేదు కానీ జిల్లాలో మాత్రం కార్మికులను మాత్రం ఏ తప్పులేకుండా లేదా పెండింగ్ వేతనాలు ఇవ్వాలని అడుగుతే మాత్రం మీ ఇష్టం ఉంటే చేయండి లేకపోతే మానేయండి అంటూ అక్రమంగా అక్కడక్కడ సిబ్బందిని తొలగిస్తున్నారు. తొలగించే ముందు కార్మికుడు ఏ తప్పు చేశాడు, ఎందుకు తొలగిస్తున్నారు అనేది పై స్థాయి మండల పరిషత్ అధికారుల దృష్టికి, మా యూనియన్ దృష్టికి తీసుక రావాలి. దానికి కార్మికుల తరుపున ఏదైనా తప్పు ఉంటే అది తప్పుగా ఉంటే మేము యూనియన్ పరంగా అది తప్పు అని కండిస్తాం, కానీ ఈ చిరు జీతగాళ్ళ మీద ఈ పేద దళిత కార్మికుల మీద కావాలని అక్రమంగా తొలగించ వద్దని ఇప్పటికే తొలగించిన వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, ఈ ప్రభుత్వం ఎన్నికల హామీలు మ్యాన్ పేస్టు లోనీ హామీలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని జీవో నెంబర్ 51 సవరించాలని, జీ వో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు 26000 వెలు ఇవ్వాలి, పాత పద్ధతిలోనే కేటగిరీల వారీగా విధులు నిర్వహించాలని , ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వమే గ్రామ పంచాయతీ కార్మికుల బ్యాంకు ఖాతాల్లో ట్రెజరీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల వారీగా ప్రతినెల ఒకటో తేదీన జమ చేయుటకు



ప్రత్యేక గ్రాంట్ కేటాయించి సిబ్బంది వేతనాలు ఇచుటకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, అర్హత అనుభవాలను గుర్తించి ప్రమోషన్స్ కల్పించాలని, ఈఏస్ఐ,పిఎఫ్ కల్పించాలని కోరుతూ ఈ నెల 26 న జరిగే మంత్రివర్గ కేబినెట్లో ఈ పేద, దళిత, బడుగు, బలహీన వర్గాల కార్మికులను గుర్తించి న్యాయం చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే నవంబర్ 05, 06 న రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలు ఇందిరాపార్క్ హైదరాబాద్ లో నిర్వహిస్తాం. అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి పోవటానికైన సిద్ధంగా ఉన్నాం. సమ్మె పిలుపు ఇచ్చిన పదిహేను రోజులలో ప్రభుత్వం స్పందించి యూనియన్ నాయకులతో మా డిమాండ్ల పై చర్చించి న్యాయం చేయాలని లేకపోతే సమ్మె నోటీసు ఇచ్చిన పదిహేను రోజుల తరువాత ఏరోజు నుండైనా నిరవధిక సమ్మె లోకి వెళ్తామని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా రాష్ట్ర కార్యదర్శి పులి మల్లేశం తెలిపారు.

# చింతపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మీట్ యువర్ ఎస్పి కార్యక్రమంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

చింతపల్లి అక్టోబర్ 25 వార్త మిర్రర్ :దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిసరాలు, స్థితిగతులు గురించి యస్ఐ గారిని అడిగి తెలుసుకుని, రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరి%శీ%చి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని చేయాలని,అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు.అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీసు స్టేషన్ పనులను పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన ముగించాలని అన్నారు. అనంతరం పోలీసు స్టేషన్లో నిర్వహించిన మీట్ యువర్ ఎస్పి కార్యక్రమానికి మండల పోలీసు స్టేషన్ పరిధిలోని విశేష స్పందన వచ్చింది.జిల్లా ఎస్పి పిర్యాదారులతో వారి సమస్యల పట్ల ముఖాముఖి మాట్లాడి, పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని దీని కొరకు ప్రజల వద్దకు వెళ్లి వారి



సమస్యలను పరిస్కరించుటయే ధ్యేయంగా ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్లో మీట్ యువర్ ఎస్పి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు దేవరకొండ డి.యస్.పి గిరిబాబు, సి.ఐ నవీన్ కుమార్, యస్.ఐ యాదయ్య పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## భోగవిల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు 3లక్షల విరాళం

మిర్యాలగూడ అక్టోబర్ 25:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బిసి గురుకుల పాఠశాలకు బోగవిల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్ నుండి రూ.2,00,000ల విలువ గల టేబుల్స్, కుర్చీలు, రాక్స్ 100000/- విలువగల స్టడీ మెటీరియల్ బుక్స్, పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా బిసి గురుకులాల ఆర్సిఓ సంధ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉమాదేవి పాఠశాల అభివృద్ధికి మాజీ సర్పంచ్ బివిఆర్ చౌదరి అభినందించారు. టీచర్స్ తో కలిసి సునీత ఫౌండేషన్ చైర్మన్ భోగవిల్లి వెంకటరమణ చౌదరిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## తమ సొంత నిధులతో గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కాయితి ఆశాదిప్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండల పరిధిలో తాండ్ర గ్రామానికి చెందిన ఈ నాయకుడు కాబోయే జడ్పిటిసి అని ప్రచారం మోత మోగుతుంది. ప్రజాసేవ తన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ నాయకుడు పేద ప్రజల జీవితాలలో వెలుగును నింపిన ఆపద్బాంధవుడు ఈ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి మరి ఇతను చేసిన సేవలు ప్రజలకు అంతా ఇంతా కాదండోయ్ తన సొంత నిధులను గ్రామ అభివృద్ధి కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి తాండ్ర గ్రామ ప్రజల గుండెల్లో చోటు తగ్గించుకున్నాడు ఇతను ఏంటండీ తన సొంత నిధులను తన గ్రామ ప్రజల కోసం ఖర్చు చేస్తున్నాడు అనుకుంటున్నారా ఈ కాలంలో అధికారంలో ఉన్న రాజకీయ నాయకులే ఒక గ్రామం కోసం ఏమైనా చేయాలంటే పదిసార్లు ఆలోచిస్తున్నారు. జనాలు వారి వెంట తిరిగి తిరిగి అలసిపోయి వాడికి బేజారు వచ్చి తిరగడం అడగడం మానేస్తున్నారు. అలాంటి ఈ రోజుల్లో ఈ నాయకుడు తన సొంత ఊరి కోసం ఇంత చేస్తున్నాడు అంటే ఎవరు వదులుకుంటరాండి ఈ నాయకుడి అందుకే ఈసారి జనాల పట్టు పట్టి కూర్చున్నారు.నీవే మా నాయకుడు ఏ అధికారం లేకుండానే ఇంత చేస్తున్నావ్ అదే అధికారంలో ఉంటే ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తావో అన్నారు అంటున్నారు.ఈ ఊరి ప్రజలు ఏమండోయ్ మరి అవసరం ఉండి అన్నా అంటే అర క్షణం ఆలోచించకుండా ఆపదల్లో ఉన్నవారిని ఆదుకుంటున్నాడు.ఈ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాయితి ఆశాదిప్ రెడ్డి మరి ఈ సారి కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పిటిసి గా పోటీ చేయాలనుకుంటున్నాడు.మరి ఈ నాయకుడికి పోటీ గా నిలబడి వారికి ద ద ద దడ పుట్టాల్సిదే అంటున్నారు. పలు గ్రామాల ప్రజలు.

## సకుటుంబ సమేతంగా చూడవలసిన చిత్రం లగ్గం




శంకర్ పల్లి, అక్టోబర్ 25:( వార్త మిర్రర్) సహ కుటుంబంతో చూడవలసిన చిత్రం లగ్గం అని, వీక్షకులు అంటున్నారు. చాలా రోజుల తర్వాత బంధాలకు సంబంధించిన, విలువలు ఏ విధంగా ఉంటాయో ఒక ఇంట్లో ఆడపిల్లకు పెళ్లి చేసి అత్తవారింటికి పంపిస్తున్నప్పుడు గుండెల్లో ఎలాంటి దుఃఖముంటుందో, ఒక ఉద్యోగి ఉద్యోగంలో తీరిక లేకుండా తల్లిదండ్రులను చూడకుండా ఉంటున్నప్పుడు ఆ ఉద్యోగికి ఎలాంటి బాధ ఉంటుందో, షడ్రుచులు కలిగిన చిత్రం లగ్గం అని వీక్షకులు తెలిపారు. ఈ లగ్గం చిత్రం చూసిన ప్రతి ఒక్క వీక్షకుడు ఆనందం, మరియు ఆనందభాష్పాలతో, థియేటర్ల నుంచి బయటకు వస్తున్నారు. ఈ లగ్గం చిత్రం ఈ సంవత్సరం ఉత్తమ కుటుంబ చిత్రంగా నిలుస్తుందని, అదేవిధంగా ఈ సంవత్సరం వచ్చినటువంటి చిత్రాలలో ఈ లగ్గం చిత్రం సూపర్ డూపర్ హిట్ అవుతుందని చిత్రం చూసినటువంటి వీక్షకులు తెలిపారు.ఈ చిత్రం నిర్మించినటువంటి చిత్ర నిర్మాత వేణుగోపాల్ రెడ్డి కి చిత్రంలో నటించినటువంటి నటీనటులందరికీ వీక్షకులు శుభాకాంక్షలు తెలిపారు.

## అకాల వర్షాలతో వరి పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారాన్ని అందజేస్తాం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.



మిర్యాలగూడ, అక్టోబర్ 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల, మిర్యాలగూడ మండలాల్లో అకాల వర్షాల కారణంగా జరిగిన వరి పంట నష్టం.. కన్నీరు పెట్టుకుంటున్న రైతులను పరామర్శించి పంట పొలాలను వ్యవసాయ అధికారులతో కలసి మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శుక్ర వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లా డుతూ అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేసి నష్ట పోయిన ప్రతీ రైతుకి తగిన నష్టపరిహారం అందేలా చేస్తా మని హామీ ఇచ్చారు. రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని ఇది రైతు ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నకు ఎప్పుడూ అండగా నిలబడతామన్నారు. పంటల పరిశీలనతో రైతులు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి: ఎంపీడీవో వెంకయ్య గౌడ్

శంకర్‌పల్లి: అక్టోబర్ 25: (వార్త మిర్రర్): ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పారిశుధ్యం సైతం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, నిత్యం రోడ్లు శుభ్రం చేసేలా పిచ్చిమొక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీటికి సంబంధించిన పైప్ లైన్లకు లీకేజీలు ఉన్నచో సరి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## చెరువు శిఖం భూమిని పరిశీలించిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, అక్టోబర్ 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం తాల్లగడ్డ అప్పలమ్మ చెరువు శిఖం భూమిని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ శుక్రవారం పరిశీలించారు. సర్వే నంబర్ 60, 66లోని 3.14 ఎకరాల శిఖం భూమిని కొంత మంది ఆక్రమించారని, గతంలో ఆక్రమించి నిర్మాణాలు చేసిన వాటిని తొలగించగా మళ్లీ నిర్మించిన భవనాలపై పలువురు పలు సార్లు జిల్లా కలెక్టర్, గతంలో ఆర్డీఓలకు, ప్రస్తుత సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు, అక్రమార్కులపై తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన ఆయన భూమిని పరిశీలించారు. త్వరలో శిఖం భూమిని సర్వే చేయించాలని హద్దులు నిర్ణయించి రాళ్లు పాతాలని సబ్ కలెక్టర్ స్థానిక తహసిల్దార్ ఎన్.హరిబాబుకు ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐలు సత్యనారాయణ, టీ. రామకృష్ణ, సర్వేయర్ ఎండీ. ఖాద్రీ లున్నారు.



## సంస్థాన్ నారాయణపురం మండల విలేకరుల నూతన కమీటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 25:( వార్త మిర్రర్ )నారాయణపురం మండల కేంద్రంలోని నూతనంగా విలేఖరుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సమావేశానికి నిజం రిపోర్టర్ సింగం కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఆయన మాట్లాడుతూ సమాజాన్ని వెలికి తీసే అటువంటి ప్రయత్నం చేసేటటువంటి కార్యక్రమాన్ని కేవలం విలేఖరులకే సాధ్యపడుతుందని అన్నారు.మండలంలోని అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు తమ శ్రమ ఫలితాల ద్వారానే నేడు రూపురేఖలు మారుతున్నాయని అన్నారు.చిన్న పెద్ద అనే పత్రికల ద్వారా నేడు సమాజంలో జర్నలిస్టులు అవమాన పరిచే లాగా ప్రయత్నం చేస్తున్నటువంటి కొంతమంది వ్యక్తులను వారు చిన్న పత్రిక పెద్ద పత్రిక అనే తేడా తారతమ్యం లేకుండా చూసుకోవాలి అన్నారు.అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందిని తెలిపారు.అధ్యక్షులుగా రేవనపల్లి బుగ్గ రాములు.ఉపాధ్యక్షులుగా చిలుకూరి శ్రీనివాస్,సింగం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గజం శ్రవణ్ కుమార్,సహాయ కార్యదర్శిగా చిలువేరు జంగయ్య,కైసర్, కోశాధికారిగా పల్లె వెంకట్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు వెంకటాచారి,పిట్ట కృష్ణ,మంధుగుల సాయికిరణ్,పుష్కాగుల గిరి, పాత్రికేయులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం రక్షణ సమితి -2005 లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

దేవరకొండ అక్టోబర్ 25 వార్త మిర్రర్ :సమాచార హక్కు చట్టం ప్రాథమిక లక్ష్యం పౌరులకు సాధికారత కల్పించడంలో దోహదపడుతుంది అని అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు.శుక్రవారం నాడు అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి – 2005 లోగోను రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఉప అధ్యక్షులుఎమ్. లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పనిలో పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అని ఆయన అన్నారు.అవినీతిని అరికట్టడం ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో ప్రజల కోసం పనిచేసేలా చేయడం అని పాలనా సాధనాలపై అవసరమైన నిఘా ఉంచడానికి పాలించిన వారికి ప్రభుత్వం మరింత జవాబుదారీగా ఉండేలా మెరుగ్గా అమర్చబడి ఉంటుంది అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడానికి ఈ చట్టం ఒక పెద్ద అడుగు అని పౌరులకు సమాచార ప్రాప్తిని పొందేందుకు చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పని చెయ్యాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి జి.ఆనంద్, కార్యనిర్వాహకులు ఏ.ప్రకాష్, సుకుమార్,ఖాజా మైనోద్దీన్,కే.గోపి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చెర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్

తుక్కుగూడ వార్త మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 25 : తుక్కుగూడ మున్సిపాల్టీ రావిరాల గ్రామం నాలుగో వార్డ్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 20 లక్షలు, సిసి రోడ్ పనులకు 10 లక్షలతో ప్రారంభించడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తుక్కుగూడ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్,కౌన్సిలర్స్ వై శివకుమార్,అనిత జయరాజ్, మౌనిక మహేందర్,వెంకటేష్ గౌడ్,కాలనీ పెద్దలు మహిళలు పాల్గొనడం జరిగినది.



## లేగ దూడలను శాస్త్రీయ పద్ధతిలో పెంచాలి డాక్టర్ నరేష్ రెడ్డి, పశు వైద్య శస్త్ర చికిత్సకులు .

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో సుమారు 220 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. లేగ దూడలను శాస్త్రీయ పద్ధతిలో పెంచుకొని పాడి గేదెలుగా మలచుకొని పాడి గేదెలను కొనే ఖర్చు తగ్గించుకోవడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకొని దూడలలో పారుడు రోగం, రక్తపు విరేచనాలు కాల్ఫ్ న్యూమోనియా వంటి వ్యాధుల బారి నుండి కాపాడుకోవాలని తెలిపారు. నేటి లేగ దూడలు రేపటి పాడి గేదెలు అన్న పెద్దల నానుడి గుర్తుంచుకోవాలని తెలిపారు. దూడలకు నట్టల నివారణ మందులు, విటమిన్ ఏ ఇంజెక్షన్లు, లివర్ టానిక్, ఖనిజ లవణ మిశ్రమం అందించాలని తెలిపారు. పాడి గేదెలకు సమీకృత దాణా అందించి మంచి పాల దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. మూడు నెలలు పైబడిన అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని డాక్టర్ నరేష్ రెడ్డి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ మిర్యాల నాగేందర్ రెడ్డి, వెటరినరీ అసిస్టెంట్ కట్కం రమేష్,కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, పోచయ్య, అనిల్, రైతులు మంగళవారం గంగాధర్, ఆదిరెడ్డి, గణేష్, పోచయ్య, రాజారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# జిఎం చేతుల మీదుగా చెక్కు పంపిణీ

మందమర్రి అక్టోబర్ 25: వార్త మిర్రర్ ప్రతినిధి

రాంజీ గోండు విద్యార్థి నిలయ వనవాసి కళ్యాణ పరిషత్ ఆశ్రమానికి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ 334600 చెక్కును అందచేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ల్ ముఖ్యఅతిథిగా హాజరై, ఏరియా సిఎస్ఆర్ నిధుల నుండి రాంజి గోండు విద్యార్థి నిలయ కోశాధికారి లక్ష్మణ్ కు మూడు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి చదువుతో పాటు, ఆరోగ్యం, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని నిర్వాహకులను కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ విద్యానిలయాన్ని స్థాపించి అనాధ పిల్లలను చేరదీసి ఇంత మంచి విద్యను అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు, అలాగే సింగరేణి సంస్థ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సేవా కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎండి ఆసిఫ్, ఆశ్రమ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పాలమూరు గొర్రెల పరిశోధన కేంద్రాన్ని కాపాడుకుందాం.... ఓయూ జేఏసీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 25.....1953లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 353 ఎకరాలతో కూడిన గొర్రెల పరిశోధనకు అనుకూలమైన భూమిని దక్షిణ తెలంగాణకు అందించి గొర్రెలకాపరుల జీవితాలలో వెలుగులు నింపింది. ఇలాంటి ప్రభుత్వ గొర్రెల పరిశోధన కేంద్రం కనుమరుగు కబోయో పరిస్థితులు ఉన్నాయి.గత ప్రభుత్వం హయాంలో 20 ఎకరాలు జిల్లా కోర్టుకు, అలాగే భూత్పూర్ నుండి చించోలి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా గొర్రెల పరిశోధన కేంద్రం భూమిని ఈ రహదారి నిర్మాణానికి కేటాయించారు. ఈ విధంగా భూమిని ప్రతి ప్రభుత్వ అవసరాలకు కేటాయించడం ద్వారా చివరకు గొర్రెల పరిశోధన కేంద్రన్ని వేరే చోటికి తరలించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ గొర్రెల పరిశోధన కేంద్రం పాలమూరు జిల్లాకే తలమానికం, పాలమూరులో నల్లజాతి గొర్రెలు నల్లమల మేకలు సమృద్ధిగా లభిస్తాయి వాటి పరిరక్షణ బాధ్యత ఈ గొర్రెల పరిశోధన కేంద్రం మీదనే ఉన్నది అలాగే ఇక్కడి గొర్లకపర్లకు వారి మంద బలంగా పెరగడానికి వారికి పరిశోధన కేంద్రం నుండి ఇత్తనపు పోటెల్ మేకపోతు ఇవ్వడం జరుగుతుంది కావున స్థానిక ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి పట్టించుకొని రైతుల గొర్లకాపర్ల, ప్రజలు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము ఇంత గొప్ప పరిశోధన కేంద్రం ను కాపాడాలని పరిశోధన కేంద్ర సైంటిస్ట్ మరియు హెడ్ అయిన అనీల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించిన ఓయూ జేఏసీ నాయకులు కొంగల పాండు కురువ, వెంకటేశ్ ముదిరాజ్, తైద శ్రీనివాస్ కురువ, బోయ రాములు, ప్రవీణ్ యాదవ్, తదితరులు ఉన్నారు.



## సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గోపాల కృష్ణం రాజు

కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 25:చర్లపల్లి డివిజన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఎం. గోపాలకృష్ణంరాజు,డి.రమేష్ రెడ్డి,కోశాధికారిగా జి. యాదగిరి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గంలో ఎస్.వినోద్,హరినాథ్ రెడ్డి, నరసింహారెడ్డి,శ్రీధర్ రెడ్డి,రవి ప్రసాద్,అమర్నాథ్, రవీందర్ షా,ప్రతాప్ రెడ్డి,ఆంజనేయులు,అనిల్, రవీందర్ రెడ్డి,లక్ష్మయ్య గౌడ్,కాళీ ప్రసాద్ లు ఉన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తామని నూతన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.



# మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్

వార్త మిర్రర్ మల్లాపూర్ అక్టోబర్ 25 :

మల్లాపూర్ మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్ లో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్,జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు మార్కెట్ ఫేడ్ ఏడి నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను చైర్మన్ గా అంతడుపుల పుష్పలత నర్సయ్య, వైస్ చైర్మన్ గా ఇట్టేడి నారాయణరెడ్డి డైరెక్టర్లుగా నూతిపెల్లి రాజం, బద్దం రాధా సుధాకర్, నల్ల శ్రీనివాస్, భూక్య వాసు రామ్, బొల్లం ఆకాంక్ష రఘు, ఎండి జమాలుద్దీన్, చౌడారపు శ్రీనివాస్, చిలివేలి రాములు, కొత్తపల్లి రాజారెడ్డి, గురిజాల గంగారెడ్డి, నాయిని రాజేందర్ , నిమ్మల భూమి రెడ్డి లను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇప్పటికే రుణమాఫీ చాలా వరకు చేసాము మిగిలిన అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు అదేవిధంగా షుగర్ ఫ్యాక్టరీనీ తొందర్లోనే ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాదిగల ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలి

మందమర్రి అక్టోబర్ 25 : వార్త మిర్రర్ ప్రతినిధి

జన్నారం మండల కేంద్రంలో ఈ నెల 27న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ కోరారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సి ల వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాట ఇచ్చి ఇప్పుడు మాలల ఒత్తిళ్లకు తలొగ్గి వర్గీకరణ అంశాన్ని జాప్యం చేస్తు మాదిగలకు తీవ్ర అన్యాయానికి గురిచేస్తుందని ఆయన మండి పడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సి వర్గీకరణ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నెల 27న జన్నారం మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించడం జరుగుతుందని ఈ సభకు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి జీడి సారంగం మాదిగ, మండల అధ్యక్షులు అసంపల్లి శివకుమార్ మాదిగ,



పట్టణ ఇంచార్జి చిలుముల రాజుకుమార్,గౌరవ అధ్యక్షులు రాచర్ల సరేష్ మాదిగ,అయిందాల సధి మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మాడుగుల రాజు కుమార్ మాదిగ, నందిపాటి రాజు కుమార్, చిలుముల కుమార్ మాదిగ, కన్నూరి రాజేందర్ మాదిగ,రాం వంశీ మాదిగ,ఆసంపల్లి తిరుపతి మాదిగ లు పాల్గొన్నారు




## ఐటీ సెజ్ నందు పోలీసు సబ్- కంట్రోల్ ప్రారంభించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.

విశాఖపట్నం వార్త మిర్రర్ ఈ కార్యక్రమంలో సీపీ గారు మాట్లాడుతూ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద పెన్నాంట్ కంపెనీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ పోలీసు సబ్- కంట్రోల్ 24/7 పోలీసు పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది, మరింత సమర్ధవంతముగా రక్షణ కల్పించడం కొరకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి ఫుటేజ్ కనీసం 30 రోజుల బ్యాకప్ ఉండాలనీ జి వి ఎం సి జోనల్ కమిషనర్కి,తెలుపామని, లైటింగ్ ఎక్కడెక్కడ తక్కువ ఉందో అక్కడ లైటింగ్ పెంచుతామని, పొదలు తొలగించి మారుమూల ప్రాంతాలను విజిబుల్ గా కనిపించేలా చేయడం జరుగుతుందనీ, పోలీసు ఫోర్సు తో పెట్రోలింగ్ తో పాటూ పై మూడు అంశాలు ఏర్పాటు తో ఐటీ సెజ్ ప్రాంతం పూర్తి రక్షణ వలయంలో ఉంటుందని, త్వరలో ఇన్ఫోసిస్ సంస్థ రాబోతుంది, అదే విధముగా విశాఖ నగరానికి మరిన్ని సంస్థలు వస్తాయని మా నమ్మకమని, అందుకు తగ్గా భద్రతను ఐటీ ఉద్యోగులకు, ప్రజలకు కల్పించడం మా కర్తవ్యమని తెలిపారు.

# తెలుగు సినీపరిశ్రమ రాష్ట్రానికి తరలిరావలనే ప్రకటనపై డా.కంచర్ల హర్షం



విశాఖపట్నం వార్త మిర్రర్ తెలుగు సినీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్ కి తరలి రావాలని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత, నిర్మాత డా. కంచర్ల అచ్యుతరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రానికి సినీ పరిశ్రమ రావడం, ఇక్కడి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లోని సినిమాల నిర్మాణాలు జరగడం వలన రాష్ట్రంలోని కళాకారులకు, సినీ పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులకు ఉపాది అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. ఇటీవలే కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా సినీ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని తనకి హామీ ఇచ్చిన అంశాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంతేకాకుండా పర్యటక శాఖ మంత్రి రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల పేర్లను యధావిధిగా సినిమాల్లో చూపించడం ద్వారా మంచి ప్రచారం జరుగుతుందనే విషయాన్ని ప్రస్తావించడం కూడా శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలను ప్రమోషన్ చేయడానికి తమ సినిమాల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని కూడా కంచర్ల ఈ సందర్భంగా మీడియా ద్వారా స్పష్టం చేశారు. రాష్ట్రానికి సినీ పరిశ్రమ రావడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఏర్పాటు అయ్యే అవకాశం వుంటుందన్నారు. తద్వారా రాష్ట్రంలోని సినీ నిర్మాతలు సినిమాలు నిర్మించుకోవడానికి మరో రాష్ట్రానికి వెళ్లే ఇబ్బందులు కూడా తప్పుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖజిల్లాలోని చాలా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని.. అన్నింటిని ప్రత్యేక కోణంలో తమ సినిమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేపడతామని స్పష్టం చేశారు. మంచి వాతారణంలో రాష్ట్రానికి సినీ పరిశ్రమ తరలిరావాలని ఆయన ప్రకటన చేయడంతోపాటు, దానికి సంబంధించిన ఇతరత్రా కార్యాలయ తరలింపు విషయంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కూటమి ప్రభుత్వంలో సినీ పరిశ్రమకి మంచిరోజులు వస్తాయనే నమ్మకం మంత్రి ప్రకటనతో మరింత బలం చేకూరిందని కంచర్ల అచ్యుతరావు స్పష్టం చేశారు.



# మేమే పేదల ఇళ్లకు భూమిని దానం చేసాం

### మాపై తప్పుడు ఆరోపణలు సరికాదు

### హాజి బేగం వారసుడు మాజిద్ షరీఫ్

వార్త మిర్రర్, మల్కాజ్గిరి :మాకు వారసత్వంగా వచ్చిన భూమిలో పేదల ఇళ్ల కోసం ఉచితంగా అందజేసాం మా పై సూర్యనారాయణ రెడ్డి వారసులు తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని అత్తాపూర్కు చెందిన హాజిబేగం వారసుడు మాజిద్ షరీఫ్ అన్నారు. మౌలాలి డివిజన్ ఆర్టిసి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాకు వారసత్వంగా వచ్చిన భూమిలో పేదలకు ఇళ్ళు స్థలాల కోసం పిల్లి నర్సింగ్ రావు నగర్ కాలనీలో నాలుగు ఎకరాల భూముని ఉచితంగా ఇచ్చారన్నారు. మల్కాజ్గిరి కి చెందిన సూర్య నారాయణ రెడ్డి మా భూముల విషయాన్ని పెద్ద అంశంగా చూపించాలనే తలంపుతో పోలీసులు, రాజకీయ నాయకులు మా వెనక ఉన్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుమలనగర్ లోని 398, 399, 409, 410 సర్వే నంబర్ లలోని మాకు వారసత్వంగా వచ్చిన ఆస్తిపై కన్నేసిన సూర్యనారాయణ రెడ్డి, ఆయన వారసులు మాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చెస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అందులో భాగంగా గురువారం సూర్యనారాయణ రెడ్డి కుమారులు రాకేష్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తమ అనుచరులతో ప్రహరి గోడను కూల్చారన్నారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. వారిపై మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. మాపై ఆరోపణలు చేసిన వారి వద్ద ఎమున్నా కోర్టు ద్వారా తేల్చుకోవాలన్నారు



## ఓయూలో ఘనంగా కాలేకూరు ప్రసాద్ 62వ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 25....ప్రముఖ కవి రచయిత దళిత ఉద్యమకారుడు కాలేకూరి ప్రసాద్ 62వ జయంతిని ఉస్మానియా యూనివర్సిటీ ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ (హంస) ఓయూ అధ్యక్షుడు నామ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నామ సైదులు మాట్లాడుతూ కర్మభూమిలో పూసిన ఓ పువ్వా అంటూ ఉదయించిన సామాజిక విప్లవకారుడు సమసమాజ స్థాపన కోసం పోరాడిన గొప్ప రచయిత కవి సాహితీవేత అనువాదకుడు అని గుర్తు చేశారు అంబేద్కరిజం మార్క్సిజం తన నరనరాన జీర్ణించుకొని ముందుకు సాగడని వివరించారు. తన చివరి శ్వాస వరకు సమాజ స్థాపన కోసం పోరాటం సాగించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు ఆజాద్,నెల్లిసత్య, శ్రీకాంత్, వలిగొండ నరసింహ, సుమంత్, తాళ్ల అజయ్,కోటేష్,వంశీ, శంకర్, తదితర విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకులు నాయకులు పాల్గొన్నారు.



## వరిధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 25

చౌటుప్పల్ మండలంలోని మందోళ్ళ గూడెం, నేలపట్ల, స్వాములవారి లింగోటం, వరిధాన్యము కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ రైతు తమ ధాన్య రాశులలో తాలు రాళ్లు మట్టి పెడ్డలు లేకుండా తేమ 17% లోపు ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. సన్న వడ్లకు మద్దతు ధర 2320 బోనస్ 500 రూపాయలు మొత్తము 2820 మద్దతు ధర ప్రతి ఒక రైతు పొందాలని అన్నారు. రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడీఈ,వెంకటేశ్వరరావు, ఏఓ, ముత్యాల నాగరాజు, ఉపాధ్యక్షుడు చిన్నగోని అంజయ్య గౌడ్, బోరం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటేశం, దుర్గ కృష్ణ, మార్క్, మాజీ ఎంపిటిసి బూరుగు కృష్ణారెడ్డి, చిన్నబోని వెంకటేశం, బత్తుల శంకర్, తడక పారిజాత మోహన్, ఢిల్లీ మాధవరెడ్డి, యాట యోగానందం, సప్పిడి లక్ష్మారెడ్డి, బత్తుల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు...

## ఉచితంగా పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు -విహెచ్పీఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ -



మందమర్రి అక్టోబర్ 25: వార్త మిర్రర్ ప్రతినిధి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్,కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను పట్టణంలోని పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకునేందుకు ఉచిత క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ నెల 27 న ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు మున్సిపల్ ఆఫీస్ ముందు శ్రీ వెంకటేశ్వర ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ లో ఉచితంగా ఓటు నమోదు చేయడం జరుగు తుందని 2021 వరకు డిగ్రీ పూర్తి చేసిన వారు పాస్ ఫోటో సైజ్ ఫోటో ఆధార్ కార్డు డిగ్రీ ప్రొవిజనల్ తీసుకు వచ్చి తమ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు 998 979 6056, 8919701070 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.



## రోడ్డు మరమ్మత్తు పనులు పరిశీలించిన ఎంపీడీఓ

మందమర్రి అక్టోబర్ 25: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమత్తు పనులను ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ పరిశీలించారు. శుక్రవారం గ్రామంలో దెబ్బతిన్న రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో, గ్రామంలోని పోచమ్మ గుడి దగ్గర రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిని గుంతల మయం అయ్యాయని దీంతో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతుల ఇబ్బందులు తొలగించేందుకు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీష్,కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు,బొజ్జ రాములు,బేర సమ్మయ్య, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య,రైతులు బర్ల కృష్ణస్వామి, పెంచాల ముత్తయ్య, వెంకటేష్ లు పాల్గొన్నారు.